గౌరవనీయులైన న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర నారాయణ

-

ఎఫ్.సి.ఎ.నెం.198/2015 మరియు ఎఫ్.సి.ఎ.ఏం.పి.నెం.499/2015

తీర్పు:

( గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్. సుభాష్ రెడ్డి గారిచే వెలువరించబడెను)

కుటుంబ న్యాయస్థానము-కామ్- అదనపు జిల్లా మరియు సెషన్సు న్యాయమూర్తి, కరీంనగర్, ఎఫ్.సి.ఓ.పి.నెంబరు.9/2013లో తేది.02-12-2014న జారీ చేసిన ఉత్తర్వు వలన వ్యధితుడై ,1984 కుటుంబ న్యాయ స్థానముల చట్టం, సెక్షన్ 19(1) క్రింద ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

విడాకులు కొరకు, హిందూ వివాహ చట్టం, 1955 సెక్షన్ 13(1) (iబి) క్రింద, ప్రతివాది-భార్యకు వ్యతిరేకంగా అప్పీలుదారుడు-భర్త, పైన పేర్కొన్న ఓ.పి.ను దాఖలు చేసెను.తేది.02-12-2014 నాటి సవాలు చేయబడిన ఉత్తర్వు ద్వారా పై ఓ. పి.ని కొట్టివేసినది, దానికి వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

అప్పీలు పెండింగ్ లో ఉండగా, సి.పి.సి.151 సెక్షన్ తో చదువబడు ఆర్డర్ XXIII రూల్ 3 క్రింద, అప్పీలుదారు మరియు ప్రతివాది మధ్య జరిగిన వివాహమును రద్దు చేయుట ద్వారా మరియు పిటిషనుతో పాటు జత చేసిన రాజీ షరతులకు లోబడి, అప్పీలును పరిష్కరించ కోరుతూ కక్షిదారులు ఎఫ్.సి.ఎ.ఏం.పి.నెం.499/2015 దాఖలు చేసెను.

పిటిషను ను బలపర్చూచూ, దాఖలు చేసిన ప్రమాణ పత్రములో, పెద్దల మరియు శ్రేయోభిలాషుల మధ్యవర్తిత్వంలో, కక్షిదారుల మధ్య వివాదం పరిష్కరించబడినది, పరిష్కారమునకు షరతులు వ్రాత పూర్వకంగా పెట్టబడినవి, దాని ప్రకారం వివాహం రద్దును కక్షిదారులు అంగీకరించినారనియు శాశ్వత భరణంగా, అప్పీలు దారుడు ప్రతివాదికి రూ.6,50,000/-లు చెల్లించుటకు అంగీకరించెననియు పేర్కొనబడినది.

కేసు పిలువబడినప్పుడు, కక్షిదారులు ఎవరైతే వ్యక్తిగతంగా హాజరైనారో వారు, వారికి చెందిన న్యాయవాదులుచె గుర్తించబడినారు మరియు ఎఫ్.సి.ఎ.ఎమ్.పి. నెం.499/2015తో జత చేయబడిన రాజీ షరతులకు లోబడి అప్పీలును పరిష్కరించవలెనని కోరెను. తదుపరి, ప్రతివాది – భార్యకు రూ.6,5,000/-లకు డిమాండ్ డ్రాఫ్ట్ అందచేయబడినది.

ఎఫ్.సి.ఎ.ఎమ్.పి.నెం.499/2015 ను బలపర్చుచు వేసిన ప్రమాణ పత్రములోని కారణముల దృష్ట్యా, ప్రార్థించినట్లుగా పిటిషను అనుకూలంగా స్వీకరించబడినది పరస్పర అంగీకారంతో అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది మరియు సవాలు చేయబడిన తేది.02-12-2014 నాటి ఉత్తర్వును రద్దు చేయుట ద్వారా విడాకులు డిక్రీ మంజూరు చేస్తూ, రాజీ షరతులలో పేర్కొన్న షరతులు నియమ నిబంధనలకు లోబడి అప్పీలుదారుడు మరియు ప్రతివాది మధ్య పరస్పర అంగీకారముతో వివాహం రద్దు చేయబడినది.రాజీ షరతులు డిక్రీలో భాగంగా ఉండవలెను.

ఈ అప్పీలుకు సంబంధించిన ఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే, అవి కూడా ముగించబడెను.ఖర్చులు లేవు.

ఆర్.సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

న్యాయమూర్తి ఎ. శంకర్ నారాయణ

30 సెప్టెంబర్,2015